మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అమెజాన్‌తో ఒప్పందం

- ప్రభుత్వం సంప్రదింపులు
- మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు
- సంప్రదాయానికి అనుగుణంగా చీరల పంపిణీ
- మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి హైదరాబాద్ బ్యూరో

తెలంగాణవ్యాప్తంగా మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌సీ) సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం మాట్లాడారు. తెలంగాణలోని ఆడ బిడ్డలకు పుట్టింటి వాళ్లు.. అన్నదమ్ములు సారె చీరె పెట్టడం సాంప్రదాయమని... అలాగే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తుందని సిఎం అన్నారు. తెలంగాణలోని అర్హులైన కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సిఎం తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్లను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట చీరల పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని... ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సిఎం సూచించారు. నవంబరు 19 నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని 18 ఏళ్లు నిండిన మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేయాలని.. ఇందుకు 65 లక్షలు అందుబాటులో ఉంచామని సిఎం తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు 35 లక్షలు చీరలు పంపిణీ చేయాలని సిఎం ఆదేశించారు. అర్హులైన ప్రతి మహిళకు చీర అందుతుందని... ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సీపెక్) డాటాను దగ్గర పెట్టుకొని ప్రతి మహిళకు చీర అందేలా చూడాలని.. చీర అందించే సమయంలో ఆధార్‌ను తీసుకోవాలని.. ముఖ గుర్తింపు చేపట్టాలని సిఎం కలెక్టర్లకు సూచించారు.

అవకాశం ఉన్నచోటల్లా మహిళలకు ప్రోత్సాహం..

మహిళల ఉన్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం వడ్డీలేని రుణాల విషయంలో నిర్లక్ష్యం వహించిందని... తాము వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని సిఎం తెలిపారు. యూనిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడంతో మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం సమకూరిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ.534 కోట్ల పనులు చేపట్టామని, ధాన్యం కొనుగోళ్ల మహిళా సంఘాలకే అప్పజెప్పామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శిల్పారామం పక్కన రూ.వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని సిఎం అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలనే లక్ష్యంతో అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నామని సిఎం వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవం పెంచాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలోని ప్రజా ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంక్‌లు రుణాలు ఇచ్చేందుకు సంఘాల దగ్గరకు వస్తున్నాయని తెలిపారు. 98 శాతం రుణ చెల్లింపుతో సంఘాలు తమ క్రమశిక్షణను చాటుతున్నాయని కొనియాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపైనా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. వాటిని తిప్పికొట్టాలని సూచించారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలనే ఉద్దేశంతో ఆకాశం రంగును చీరలకు ఎంచుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి శేషాద్రి, సిఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

మీ పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోంది..:

మీ సంఘం ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు అరుంధతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారు. బాగా నడుస్తోందని.. నెలకు రూ.4 లక్షల రాబడి వస్తోందని ఆమె సిఎంకు తెలియజేశారు. ఇతర జిల్లాల నుంచి సంఘాలను అక్కడకు తీసుకెళ్లి వారి పని తీరు.. రాబడిని ప్రత్యక్షంగా చూపాలని కలెక్టర్లకు సిఎం సూచించారు..

డిజైన్లు ఎంతో బాగున్నాయి...

తమకు ఇస్తున్న చీరల డిజైన్లు ఎంతో బాగున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చినట్లు ఉన్నాయని.... తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె సిఎంకు తెలియజేశారు.

మాకు యూనిఫాం ఇచ్చినట్లు ఉంది....

ఇందిరామహిళా శక్తి చీరలు ఇవ్వడం ద్వారా తమకు యూనిఫాం వచ్చిందనే సంతోషం ఉందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. ఈ చీరలు ధరించడం ద్వారా తమ సంఘాల మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు.

సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలనీ, ఏడు క్వింటాళ్ల నిబంధనను ఎత్తేయాలని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పత్తి కొనుగోళ్ల బాధ్యత నుంచి కేంద్రం తప్పుకోవాలని నిటిఅయోగ్‌లో నిర్ణయించిందని విమర్శించారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA
Arbitration Claim Petition No. 96/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Jaggayyapeta Branch, Krishna District.
...Disputant

And

Tingirikar Mohan Lal & Others
....Opponents

Notice to Opponents 2 & 4

1. Komarshetty Rajeshwar Rao, S/o. Govind Rao, R/o. D. No. 18-7-754, Gowlipura, Near Gandhi Statue, Gowlipura Charminar, Hyderabad.
(Opponent No. 2)
2. Tingirikar Anand, S/o. Narsing, R/o. D. No. 21-62/B, Brundhavana Colony, Shamshabad, Hyderabad.
(Opponent No. 4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 28-11-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **28-11-2025** at **11-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 28-11-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

స్పీకర్ ముందు విచారణకు హాజరైన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బుధవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగింది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పర్యవేక్షణలో స్పీకర్ కోర్టుకు తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ బదులు వారి న్యాయవాదులు హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినట్టుగా జరిగిన ప్రచారం నిజం కాదనీ, తమ న్యాయవాదుల ద్వారా వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రిని నియోజకవర్గ అభివృద్ధి కోసమే కలిశారని ఈ సందర్భంగా వారు చెప్పారు. వాదనలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగాయి. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీ తరపు న్యాయవాదులు వాదనలు స్పీకర్ కోర్టులో వినిపించనున్నారు.

'జల్ సంచయ్.. జన్ భాగీదారీ' జాతీయ అవార్డు

అశోక్‌రెడ్డిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి

- ముఖ్యమంత్రిని కలిసిన జలమండలి ఎండి అశోక్‌రెడ్డి
- ప్రత్యేకంగా అభినందించిన రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జల సంరక్షణలో 'జల్ సంచయ్.. జన్ భాగీదారీ' జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డిని బుధవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డి కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డును న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అందుకున్నారు. జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికిగాను అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు జల్ సంచయ్ జన్ భాగీదారీ 1.0 అవార్డ్ అందించారు. ఈ అవార్డులో భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.రెండు కోట్ల ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు. బుధవారం తెలంగాణ సచివాలయంలోని సిఎం ఛాంబర్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్న ఈ కార్యక్రమంలో జలమండలి ఇడి మయాంక్ మిట్టల్, డైరెక్టర్(ఆపరేషన్స్ -1), వినోద్ భార్గవ, కేంద్ర నోడల్ అధికారి జల్ శక్తి అభియాన్ కిరణ్ రెడ్డి, సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డు సైంటిస్ట్ డా సుధీర్ కుమార్, జలమండలి ఇంకుడుగుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడికి మంత్రి పొన్నం ఖండన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్‌టిసి డ్రైవర్‌పై జరిగిన దాడిని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్‌టిసి ఉద్యోగిపై ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని వ్యాఖ్యానించారు. వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌పితో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో మాట్లాడి సంఘటన గురించి మాట్లాడారు. ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎ ఎస్‌పిని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్‌టిసి సోదరులపై దాడి ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్‌టిసి ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డ్రైవర్‌పై దాడిని ఆర్‌టిసి కార్మిక సంఘాలు ఖండించాయి.

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE
RANGA REDDY DISTRICT
AT:L.B.NAGAR
O.S.No. 696 OF 2025

Between:
Likki Dasharatha Reddy & others
....Plaintiffs

AND

The Tahsildar, Balapur Mandal,
Ranga Reddy District, & others
.......Defendants

To,
All concerned

You are hereby informed that Plaintiffs in the above suit had filed in the above said Hon'ble Court seeking for the relief of Declaration-Declaring the Plaintiffs as the absolute owners and possessors of Suit Schedule Property being the legal heirs of the deceased Smt.Likki Swarnalatha, W/o. Likki Dasaratha Reddy pertaining to the following Suit Schedule-AtoH properties:

SUIT SCHEDULE-A PROPERTY

All that H.No.5-135, constructed on Plot No.157, in Sy.No.144/1 admeasuring 167.5 Sq. Yards or 140.05 Sq. Mtrs., having its plinth area of 701.25 Sfts., RCC roof, situated at Rajya Lakshmi Nagar, Gurramguda village, Saroornagar Mandal, Ranga Reddy District, bounded by: North: Plot No. 158, South: Plot No. 156 , East Neighbours Plots, West: 30' Wide Road

SUIT SCHEDULE-B PROPERTY

All that Plot No.5-South Part, admeasuring 150 Sq. yards., or 125.41 Sq. Mtrs., in Sy.No.11/AA, Situated at Mangalpally village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District under Adibatla Municipality, bounded by: North: Plot No.5 North Part, South: 30 Wide Road, East Plot No.4
West: 30' Wide Road

SUIT SCHEDULE-C PROPERTY

All that Plot No.64 Part, admeasuring 248 Sq. yards., or 207.36 Sq. Mtrs., in Sy.No.253/AA1 Part and 253/AA2 Part, situated at Khalsa Ibrahimpatnam village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District under Nagara Panchayath of Ibrahimpatnam, bounded by: North: Plot No.63, South: Plot No.65, East 25 Ft. Wide Road, West: Neighbours Land

SUIT SCHEDULE-D PROPERTY

All that Plot No.1, admeasuring 1000 Sq. yards., or 836.1 Sq. Mtrs., in Sy.Nos.605/U & 613/AA, situated at Gungal village, Yacharam Mandal, Ranga Reddy District, bounded by: North: Neighbours land,
South: 30 ft. wide road, East Nagarjuna Sagar to Hyderabad Road, West Plot No.7

SUIT SCHEDULE-E PROPERTY

All that Northern Part of Plot No.26 admeasuring 135 Sq. yards and Plot No.27 admeasuring 150 Sq. yards, total 285 Sq. yards or 238.29 Sq. Mtrs., in Sy.Nos. 22,24,26,26/A & 26/A/U, situated at Chinthapallyguda village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, bounded by: North: Plot No.28, South: Plot No.26 South Part, East Plot Nos. 40&41, West: 30 Ft. Wide Road

SUIT SCHEDULE-F PROPERTY

All that Agriculture land admeasuring Ac.1.01gts., in Sy.No.349/2E, situated at Ghattuppal village &Mandal (erstwhile Gattuppal village of Chandur Mandal), Nalgonda District, bounded by: North: Agriculture land of Poreddy Venkat Reddy, South: Agriculture land of Siliveru Lingaiah, East: Agriculture land of Likki Swarnalatha(Suit Schedule-H Property)
West: Agriculture land of V.Laxmaiah

SUIT SCHEDULE-G PROPERTY

All that Agriculture land admeasuring Ac.0.09gts., Sy.No.382/1AA/2/2, situated at Ghattuppal village &Mandal (erstwhile Gattuppal village of Chandur Mandal), Nalgonda District, bounded by: North: Agriculture land of Likki Yadava Reddy, South: Agriculture land of Likki Swarnalatha (Suit Schedule-H Property) East Agriculture land of Poreddy Premalatha, West Agriculture land of Poreddy Venkat Reddy

SUIT SCHEDULE-H PROPERTY

All that Agriculture land admeasuring Ac.1.30gts., in Sy.No.382/1A, situated at Ghattuppal village & Mandal (erstwhile Gattuppal village of ChandurMandal), Nalgonda District, bounded by: North: Agriculture land of Likki Swarnalatha (Suit Schedule-G Property), South: Agriculture land of Silveru Lingaiah, East Agriculture land of Poreddy Premalatha & Mutta Reddy West:Agriculture land of Likki Swarnalatha (Suit Schedule-F Property)

left by late deceased Smt.Likki Swarnalatha, W/o. Likki Dasaratha Reddy and the same is stood posted to 01.12.2025. If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by 10.30 a.m., on 01.12.2025. either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

By order of the Court

(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Plot No.34/B, Road No.2,
Green Hills Colony,
Kothapet, Hyd.-500102
Mobile No: 9885412449

ఎన్‌కౌంటర్లపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎన్‌కౌంటర్లను న్యాయస్థానాలు సుమోటోగా ఎందుకు స్వీకరించవు?
- నేడు మఖ్దూంభవన్‌లో వామపక్ష, ప్రజాస్వామిక మేధావులతో రౌండ్ టేబుల్ : ఎమ్మెల్యే కూనంనేని

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్‌కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టులను హత్యచేయించడంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్లను సుమోటోగా తీసుకుని విచారణ చేయాలని కోర్టులను కోరారు. మావోయిస్టులను ఏకపక్షంగా చంపేయడాన్ని నిరసిస్తూ గురువారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో వామపక్ష, ప్రజాస్వామిక మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు ప్రకటించారు. బుధవారం మఖ్దూంభవన్‌లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నర్సింహతో కలిసి కూనంనేని మీడియాతో మాట్లాడారు. ఎన్‌కౌంటర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. హిడ్మా లొంగిపోయే అవకాశాలున్న సమయంలో ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేయడమేంటని ప్రశ్నించారు. తాము కాల్పుల విరమణ పాటిస్తున్నామని మావోయిస్టులు ప్రకటించాక కూడా వారిపై ఏకపక్షంగా కాల్పులు జరిపి చంపేయడమేంటని నిలదీశారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని కేంద్రహోం మంత్రి అమిత్ ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసలు ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? ఆటవిక రాజ్యంలో ఉన్నామా? అన్న సందేహాన్ని వ్యక్తపరిచారు. దేశంలో మనుషుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని వాపోయారు. పేదల తరపున పోరాటం చేసే వారిని, ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న వారిని మోడీ సర్కారు చిత్రహింసలకు గురిచేస్తూ చంపేస్తోందని విమర్శించారు. పోలీసుల అదుపులో ఉన్నట్టు చెబుతున్న మావోయిస్టు నాయకులు తిరుపతితో పాటు అందరినీ న్యాయస్థానంలో హాజరుపర్చాలనీ, చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు హత్యలకు గురికావడంపై అందర్నీ కలుపుకుని న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. మనుషులను చంపినంత మాత్రానా, సిద్ధాంతాలను, భావాలను చంపడం సాధ్యం కాదనే విషయం మానవ చరిత్ర చెబుతుందని గుర్తుచేశారు. మావోయిస్టులు తమ కుటుంబాలను, జీవితాలను వదులుకుని అడవుల్లో జీవిస్తున్నారనీ, వారు ఏ సమస్యల పరిష్కారం కోసం అడవి బాట పట్టారో వాటి గురించి ఆలోచించాలని సూచించారు. మావోయిస్టులను చంపేస్తే అటవీ ప్రాంతాల్లోని విలువైన ఖనిజాల విషయంలోఎవ్వరూ అడిగేవారు ఉండబోరని కేంద్రం భావిస్తోందన్నారు.

ప్రపంచానికి ప్రగతి చూపడమే విజన్ డాక్యుమెంట్ లక్ష్యం

- 8, 9 తేదీల్లో పండగలా గ్లోబల్ సమ్మిట్
- ప్రముఖులు, సిఇ లను ఆహ్వానిస్తాం
- భవిష్యత్ తరాలకు మేలు చేకూర్చేలా రూపొందిస్తాం : ఉప ముఖ్యమంత్రి

సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కంపెనీల సిఇఒలను ఆహ్వానించి డిసెంబర్ ఎనిమిది, తొమ్మిది తేదీల్లో పెద్ద పండగలా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర ప్రగతి, భవిష్యత్తును ప్రపంచానికి చూపడమే విజన్ డాక్యుమెంట్-2047 లక్ష్యమని ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు మేలు చేకూర్చేలా దాన్ని రూపొందిస్తామని వివరించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పన కోసం అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భట్టి విక్రమార్క మాట్లాడుతూ మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమి లక్ష్య సాధన సీఎం రేవంత్ రెడ్డితోపాటు క్యాబినెట్ కల అని అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరినీ భాగస్వాములను చేసి సమగ్ర డాక్యుమెంట్ రూపొందించే బాధ్యతను రేవంత్‌రెడ్డి తనకు అప్పగించారని చెప్పారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఐఎస్‌బీతో అధికారిక ఒప్పందం కుదుర్చుకుందని వివరించారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటికే వివిధ శాఖల నుంచి నోడల్ అధికారులను నియమించి వారి ద్వారా వచ్చిన సమాచారం మేరకు ఐఎస్‌బీ బృందం ప్రాథమిక కసరత్తు పూర్తి చేసిందన్నారు. పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తేవాలని అధికారులకు సూచించారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పన అనేది చరిత్రలో లిఖించదగిన అంశమని అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు, వాటి అమలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించే ప్రయత్నం చేశామని వివరించారు. వచ్చేనెల తొమ్మిదితో ప్రజా ప్రభుత్వం రెండో ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ కాలంలో ఏం చేశామని చెప్పడం కంటే కూడా భవిష్యత్ తరాలకు మేలు చేకూరేలా ఏ విధమైన పునాదులు వేయబోతున్నామనేది కీలకమని అన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నామనే విషయాలను వివరించనున్నట్టు చెప్పారు. ఆర్థిక, పారిశ్రామిక, సర్వీసు సెక్టార్లలో జీడీపీని పెంచి 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకుని ప్రకటించిందని వివరించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలో మంచి వాతావరణం, తక్కువ ధరలకే నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఫార్మా, ఐటీ రంగాలకు దేశంలోనే కేంద్రంగా ఉందని చెప్పారు. ఇవన్నీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తాయని అన్నారు. ఈ అంశాలన్నీ విజన్ డాక్యుమెంట్‌లో పకడ్బందీగా చోటు కల్పించాలని అధికారులకు సూచించారు.

నేడు విజన్ డాక్యుమెంట్ తుది దశకు తేవాలి

మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమి, 13 శాతం జిడిపి లక్ష్యసాధనలో ప్రతి శాఖ ముఖ్యపాత్ర పోషించేలా జాగ్రత్తలు తీసుకోవాలని భట్టి విక్రమార్క కోరారు. జిడిపి 11 శాతం నుంచి 13 శాతానికి ఒకేసారి పెరగడం అంటే ఎంతో తీవ్రంగా ఆలోచించి అధికారులు బలమైన డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. గురువారం శాఖల కార్యదర్శులు, మంత్రులతో చర్చించి విజన్ డాక్యుమెంట్‌ను తుది దశకు తేవాలని కోరారు. ఆ తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి మూడు రోజులు కూర్చుని కసరత్తు చేసి విజన్ డాక్యుమెంట్‌ను ఆమోదిస్తారని వివరించారు. అధికారులు వేగంగా డాక్యుమెంట్ రూపకల్పనను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, సీఎస్ రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్‌లు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, వికాస్‌రాజ్, ఉన్నతాధికారులు శ్రీధర్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, హరీష్, జ్యోతి బుద్ధ ప్రకాష్, కృష్ణ భాస్కర్, ముషారఫ్ అలీ, నాగిరెడ్డి, చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో వృద్ధులకు ప్రత్యేక వైద్యసేవలు

- అనారోగ్యంతో ఉన్న వృద్ధుల జాబితా సిద్ధం చేయండి
- జెరియాట్రిక్ సేవలు విస్తరించండి : మంత్రి దామోదర

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OP.No.330/2024

Between:-
సరెళ్ళ రాజశేఖర్ ...పిటిషనర్
మరియు
సరెళ్ళ(చోడే) సాయిలక్ష్మి @ షెబా మరియు ఒకరు ...రెస్పాండెంట్స్

To.
R2. పిన్నిట్ల కమల్ కుమార్ S/o. జానకి రామయ్య, R/o.D.No.1-24-53/1, Flat No. 301, P.S. రెసిడెన్సి, లక్ష్మినగర్, వెంకటపురం రోడ్డు, అల్వాల్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది.28-11-2025**వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **గం॥10.30ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 28-11-2025
(శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
శ్రీ నందెపు చిన వెంకటేశ్వరరావు
శ్రీ కుంచే శ్రీనివాసరావు
అమలాపురం అడ్వకేట్స్, అమలాపురం
ది.19-11-2025 సెల్.9885464893

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని వృద్ధుల జనాభాకు అనుగుణంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలను విస్తరిస్తున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుల జాబితాను సమగ్ర వివరాలతో తయారు చేయాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్‌లో ప్రభుత్వాస్పత్రుల సూపరింటెండెంట్లు, డిఎంహెచ్‌ఒలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహియిచారు. అందులో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, డిఎంఇ నరేంద్రకుమార్, టివివిపి కమిషనర్ అజయ్‌కుమార్, డిహెచ్ రవీందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ.. జపాన్, ఇటలీ తరహాలో వృద్ధుల కోసం ప్రత్యేక ఆస్పత్రులు నిర్వహించాల్సిన అవసరం రాబోతున్నదన్నారు. వారి మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లోనూ జెరియాట్రిక్ సేవలు అందించాలని సూచించారు. ప్రతి జిజిహెచ్, జిల్లా ఆస్పత్రుల్లో జెరియాట్రిక్ వార్డులు ఏర్పాటు చేశామన్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. డిఎంహెచ్‌ఒలు, సూపరింటెండెంట్ల అటెండెన్స్‌ను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రతి ఆస్పత్రిలోనూ అవసరం మేర డాక్టర్లు, నర్సులు, ఇతర ఉద్యోగులను నియమిస్తున్నామని, అందులో భాగంగానే రెండేండ్లలో వైద్యారోగ్య శాఖలో తొమ్మిది వేల పోస్టులను భర్తీ చేశామని వివరించారు.

మరో 7 వేలకుపైగా పోస్టులు భర్తీ కాబోతున్నాయని చెప్పారు. డాక్టర్లు ఆస్పత్రులను ఓన్ చేసుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మంచిగా పని చేసే వారికి అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. కొన్ని ఆస్పత్రుల్లో ఏళ్లతరబడి పాతుకుపోయి పని చేసేవారిపైనా తప్పుడు ఆరోపణలు చేసేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అలాంటి వారుంటే హెచ్‌ఒడిలకు వివరాలు అందించాలనీ, చేసే పర్యటనలు, తనిఖీలు, ఫైండింగ్స్, యాక్షన్ టేకెన్ రిపోర్టులను ప్రతి నెలా అందించాలని ఆదేశించారు. బిపి, షుగర్, క్యాన్సర్, గుండె, కిడ్నీ లాంటి లైఫ్‌స్టైల్ వ్యాధులకు మెరుగైన వైద్యం ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

రోగులను దోచుకునే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోండి

వైద్యం పేరిట ప్రజలను దోచుకునే ప్రయివేటు ఆస్పత్రులపై కఠినంగా వ్యవహరించాలనీ, ఐవిఎఫ్, రిహాబిలిటేషన్ సెంటర్లు, పెయిన్ క్లినిక్‌ల పేరుతో అవకతవకలకు పాల్పడేవారిని ఉపేక్షించొద్దని ఆదేశించారు. మెడికల్ ఎడ్యుకేషన్, వైద్య విధాన పరిషత్, పబ్లిక్ హెల్త్, ఎన్‌హెచ్‌ఎం డిపార్ట్‌మెంట్ల నడుమ కోఆర్డినేషన్ పెరగాలన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ పకడ్బంధీగా అమలు చేయాలని ఆదేశించారు. నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలన్నారు. సిజేరియన్ డెలివరీలు మాత్రమే చేస్తున్న ప్రయివేటు ఆస్పత్రులపై దృష్టి సారించాలని ఆదేశించారు. సబ్‌సెంటర్ నుంచి జీజీహెచ్‌ల వరకు ఆస్పత్రుల మధ్య సమన్వయం ఉండాలనీ, రోగులను ప్రయివేటు ఆస్పత్రులకు రిఫర్ చేయొద్దని సూచించారు.

త్వరలో మరో ఉపఎన్నిక

- దానం నాగేందర్ రాజీనామా ?

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు అధికార కాంగ్రెస్ వ్యూహరచన చేస్తున్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రి, పిసిసి చీఫ్ స్థాయిలో మంతనాలు సాగుతున్నాయి. ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి ఈ వ్యవహారం వెళ్లినట్టు సమాచారం. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఒకరు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ చేస్తున్నారు. పది మంది ఎమ్మెల్యేలకు సంబంధించి వాదనలతోపాటు క్రాస్‌ఎగ్జామినేషన్ నడుస్తోంది. వీరందరిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దానం నాగేందర్ అధికారికంగా పార్టీ మారినట్టేనని న్యాయనిపుణులు చెబుతున్నట్టు తెలిసింది. ఆయన సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎంపిగా పోటీ చేసిన విషయం విదితమే. దీంతో ఆయనపై అనర్హత వేటు పడే పరిస్థితులు ఉన్నాయని సమాచారం. ఈనేపథంలో కాంగ్రెస్ అధిష్టానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పిసిసి చీఫ్ బి మహేష్‌కుమార్‌గౌడ్ సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో చర్చించినట్టు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అనర్హత వేటు వేయకముందే రాజీనామా చేయించాలని కాంగ్రెస్ భావిస్తున్నది. తుది నిర్ణయం సిఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటారనే ప్రచారం కాంగ్రెస్ తరగతుల్లో జరుగుతున్నది.

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

- మరో విద్యార్థికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందారు. మరో విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన రామటెంకి సిద్దార్థ్ (22).. శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో తన స్నేహితులతో కలిసి కిరాయికి ఉంటూ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం 6.20 గంటలకు అతను, అతని స్నేహితుడు ఏ.రోహిత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై వర్ధమాన్ కాలేజ్ వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో నర్కూడ గ్రామ పరిధిలోని చాయ్ దునియా హోటల్‌ను దాటి వెళ్తుండగా మల్కారం గ్రామం వైపు నుంచి వస్తున్న ట్రాలీ ఆటో డ్రైవర్ తన ఆటోను వేగంగా అజాగ్రత్తగా నడిపి బైక్‌ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో వాహనం నడుపుతున్న సిద్దార్థ్, వెనక కూర్చున్న రోహిత్ ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిద్దరిని శంషాబాద్‌లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సిద్దార్థ్ మృతిచెందాడు. అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాలీ ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ రిప్స్ చలో ముంబై విజయవంతం :

- యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పిలుపుమేరకు బుధవారం వేలాదిమంది మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొని చలో ముంబై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలంగాణ మెడికల్ సేల్స్, రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఎస్‌పిఇ యాక్టును పునరుద్ధరించాలని, సేల్స్ పేరుతో మెడికల్ రిప్రజెంటేటివ్స్‌ని వేధించడం ఆపాలని డిమాండ్ చేశారు. సేల్స్‌ను ప్రమోషన్ ఇండస్ట్రీగా గుర్తించాలనీ, గోప్యత పేరుతో మెడికల్ రిప్రజెంటేటివ్స్‌పై వేధింపులు ఆపాలని కోరారు. యాజమాన్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకుని మెడికల్ రిప్రజెంటేటివ్స్ న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేశారు.

'సామినేని హత్య'పై దశలవారీ పోరాటాలు

- నిందితుల అరెస్ట్‌కు 24న నిరసన దీక్ష
- ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే
- సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు హత్యకేసులో విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన దీక్ష చేపట్టాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సిపిఎం మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్‌లో సిపిఎం, బిఆర్‌ఎస్, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్, న్యూ డెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా సమిష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు.

కుట్రపూరిత కోణంలో విచారణ: పోతినేని సుదర్శన్‌రావు

కుట్రపూరిత కోణంలో రామారావు హత్యకేసు విచారణ సాగుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు విమర్శించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు భార్య స్వరాజ్యం పలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదని తెలిపారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబంపైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైనో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి వల్ల నిందితుల నిర్ధారణలో జాప్యం జరుగుతోందని తెలిపారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావటంతో కేసు విచారణ సరిగ్గా చేయకుండా పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని, ఈ నిరసనలకు కలిసి రావాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు.

కిరాయి హత్యల సంస్కృతి ప్రమాదకరం: తాతా మధుసూదన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు

కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బిఆర్‌ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని తెలిపారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా.. పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మధిర, పాలేరు నియోజకవర్గంలో అక్రమ పద్ధతుల్లో కేసులు పెడుతున్నారని అన్నారు. ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారన్నారు. విచారణలో జాప్యం ప్రభుత్వ, పోలీసు యంత్రాంగానికి సిగ్గుచేటన్నారు. రామారావు హత్యోదంతంపై చేసే ఎలాంటి కార్యక్రమాలకైనా బీఆర్‌ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. రామారావుదీ ముమ్మాటికీ రాజకీయహత్యేనని అన్నారు. మధిర నియోజకవర్గంలోనే మరో హత్యోదంతం గోవిందాపురం కేసు విచారణ ట్రయల్ రన్ జరుగుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను తప్పించటాన్ని బట్టి అధికారపార్టీ కేసుల విచారణను ఏ రకంగా పక్కదోవ పట్టిస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. జడ్పీ మాజీ చైర్మెన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ.. రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని ఆరోపించారు. తలైవీ (భట్టి సతీమణి) మెప్పు కోసం పోలీసు యంత్రాంగం పనిచేస్తోందన్నారు. ఉన్నత రాజకీయ నాయకునిగా వేషం ఉంటే సరిపోదని, దాని వెనుక ఉన్న ద్వేషానికి నిదర్శనమే మధిర నియోజకవర్గంలో సాగుతున్న హత్యల పరంపర అని వ్యాఖ్యానించారు.

పక్కదారి పట్టేలా విచారణ: దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి

రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. కేసు విచారణలో పోలీసు, ప్రభుత్వయంత్రాంగం తీరు అనుమానించేలా ఉందన్నారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందన్నారు.

ఇదీ రాజకీయ హత్యకాదని అంటే మరి ఎలాంటి హత్యో నిరూపించాల్సిన బాధ్యత ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కపైనే ఉందన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాజకీయ హత్యకాకపోతే మరేంటనేది నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై లేదా అని ప్రశ్నించారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న హత్యలకు భట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టిడిపి జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, యర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై స్వప్న, ఎస్‌వి రమ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై.స్వప్న, ఎస్‌వి రమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 4వ మహాసభ ఈ నెల 17, 18 తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని రంజన్ నిరులా నగర్‌లో జరిగాయి.

మహాసభల ముగింపు రోజు 39మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. వీరిలో 15 మంది ఆఫీసు బేరర్స్‌గా ఉన్నారు. వారిలో.. అధ్యక్షులుగా వై.స్వప్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాసు మాధవి, ఉపాధ్యక్షులుగా జి.పద్మ (భద్రాద్రి కొత్తగూడెం), ఉన్ని కృష్ణ (మేడ్చల్), మాయ (కొమురం భీం), ఇందుర్తి సులోచన (జగిత్యాల), యాకలక్ష్మీ (సూర్యాపేట), ప్రధాన కార్యదర్శిగా ఎస్వీ రమ (రాష్ట్ర కేంద్రం), కార్యదర్శులుగా సత్యనారాయణ (నల్లగొండ), సుల్తాన్ (భద్రాద్రి కొత్తగూడెం), సత్యనారాయణ (నల్లగొండ), కృష్ణామాచారి (కొమరం భీం), సరస్వతి (కామారెడ్డి), కో-ఆప్షన్ (నిర్మల్), కోశాధికారిగా సీహెచ్ బాలక్ష్మీ (సిద్దిపేట) ఎన్నుకున్నారు. మహాసభల సందర్భంగా పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఎన్నికల హామీ రూ.10వేల వేతనం తక్షణం అమలు చేయాలని, అవసరమైన గ్యాస్‌ను అన్ని పాఠశాలలకూ ఉచితంగా సరఫరా చేయాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, కాటన్ చీరలు డ్రెస్ కోడ్‌గా ఇవ్వాలని తీర్మానించారు.

సదస్సులో మాట్లాడుతున్న బుర్రి ప్రసాద్

పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలతోనే పరిష్కరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ అన్నారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్‌లోని ఎస్‌ఆర్ గార్డెన్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సదస్సుతో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ కార్పొరేట్ పెద్దలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో సిపిఎం మద్దతుతో ఉపాధిహామీ చట్టాన్ని తీసుకొస్తే.. బిజెపి ప్రభుత్వం దేశంలో 7 కోట్ల ఉపాధిహామీ జాబ్‌కార్డులను, రాష్ట్రంలో 20 లక్షల జాబ్‌కార్డులను తొలగించిందన్నారు. తమకు అనుకూల ఓట్లను చేర్చుకొని మతాల పేరుతో విధ్వంసం సృష్టిస్తూ ప్రతికూల ఓట్లను తొలగించే ప్రయత్నం బిజెపి చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గ్రామాల్లో విడిసి వ్యవస్థను పెంపొందిస్తూ మామూళ్లను తీసుకుంటూ కులవృత్తులపై ఆజమాయిషీ చేస్తున్నాయని అన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చినా ఎక్కడా అమలు జరగలేదని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు సైతం కాంగ్రెస్‌కు అనుకూలమైన వారికే అందుతున్నాయని విమర్శించారు. కేరళలోని సిపిఎం ప్రభుత్వం.. ఇంటి నిర్మాణానికి రూ. పది లక్షలు మంజూరు చేస్తున్నదని, రేషన్‌కార్డుపై 14 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. సిపిఎం స్థానిక సమస్యలపై పోరాడుతూనే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్ది వెంకట్రాములు, పల్లపు వెంకటేష్, ఐద్వా నాయకులు సుజాత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌బాబు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కోయేడి నర్సింహులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా గంగాధర్, వృత్తిదారుల సంఘం నాయకులు వడ్డెన్న, గ్రామపంచాయతీ నాయకులు ఆంజనేయులు, నాయకులు గోవింద్, దేవేందర్ సింగ్, గౌతమ్, శేఖర్, మహబూబ్, సావిత్రి, రమాదేవి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల్లారా జనజీవ స్రవంతిలో కలవండి : మల్లోజుల వేణుగోపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'దేశంలో పరిస్థితులు మారాయి. ఆయుధాల ద్వారా ఎదుర్కోవడం కష్టం. జనజీవన స్రవంతిలో కలవండి' అని అజ్ఞాతంలోని మావోయిస్టులకు లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. వీడియో ద్వారా ఒక సందేశాన్ని విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు అగ్ర నేత హిడ్మాతో పాటు ఆరుగురు సహచరులు చనిపోవడం తనకు బాధ కలిగించిందని పేర్కొన్నారు. తాము నెలన్నర కిందనే ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశామని తెలిపారు. 40 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నామని, ఎంతో మంది సహచరులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితులు మారాయనీ, సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అడవుల నుంచి ఆయుధాల ద్వారా ఏదీ సాధించలేమని పేర్కొన్నారు. మిగతా వారు కూడా ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు.

ఎకరాకు ఎంత దిగుబడి వచ్చినా సిసిఐ కొనుగోలు చేస్తుంది

- బిజెపి అధ్యక్షులు రామచందర్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పత్తి దిగుబడి ఎకరానికి ఎంతొచ్చినా మద్దతు ధరకు సిసిఐ కొనుగోలు చేస్తున్నదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు చెప్పారు. రైతుల సంక్షేమానికే కేంద్రం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రైతులకు ఎలాంటి కష్టం లేకుండా, సాఫీగా కొనుగోలు జరగాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పత్తి కొనుగోళ్ల సమయంలో జిన్నింగ్ మిల్లుల వద్ద రద్దీ, గందరగోళం తగ్గించేందుకు కేంద్రం కొత్త మొబైల్ యాప్‌ను తీసుకొచ్చిందని తెలిపారు. దాన్ని వినియోగించుకుని పత్తి విక్రయాలను సాఫీగా నిర్వహించాలని కోరారు. దళారుల వ్యవస్థకు ఆస్కారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పత్తి దిగుబడి లెక్కలపై అనుమానాలున్నప్పటికీ రైతుల శ్రేయస్సు దృష్ట్యా కేంద్రం పూర్తి కొనుగోలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఎకరానికి 6.83 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే ఉండేదనీ, ఈసారి 11.80 క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చినట్టు చూపించడం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. 2014 వరకు కేవలం 113 లక్షల బేళ్లు మాత్రమే కొనుగోలు జరిగితే, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 473 లక్షల బేళ్లను కొనుగోలు చేస్తున్నదని తెలిపారు.

ఇందిరా గాంధీ భారతీయ మహిళలకు స్ఫూర్తి ప్రదాత

- గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి

ప్రజాశక్తి - కల్చరల్

భారత ప్రధానిగా ఆహోరహోరం దేశాభివృద్ధికి పలు పథకాలు చేపట్టిన ఇందిరా గాంధీ.. శత్రు దేశంపై యుద్ధం చేయడానికి వెనుకాడని ధీర వనిత ఆమె అని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి అన్నారు. భారతీయ మహిళలకు ఇందిర స్ఫూర్తి ప్రదాత అని చెప్పారు. చిక్కడపల్లి లోని నగర కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న ,58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా కె ఉపేందర్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ జయంతి గుర్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి ప్రతీక ఇందిర అని కొనియాడారు గ్రంథాలయ కార్యదర్శి పొట్లూరి పద్మజ మహిళ ఉద్యోగులకి విద్యార్థినులకి ముగ్గుల పోటీ నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ నాయకుడు పూర్వ ఛైర్మన్ కోదాటి నారాయణ రావు విగ్రహంకి ఛైర్మన్ కార్యదర్శి, ఉద్యోగులు చంద్ర కళ, సుబ్బలక్ష్మి, ప్రతిభా రెడ్డి, సీతా మహాలక్ష్మి, అవినాష్, బి మహేందర్, వెంకటేష్ యాదవ్, జంగా రెడ్డి తదితరులు నివాళి అర్పించారు

'విద్యలో అంతరాలు తొలగిపోయేదెలా?'

- కవితలకు తెలంగాణ పౌర స్పందన వేదిక ఆహ్వానం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'విద్యలో అంతరాలు (అసమానతలు) తొలగిపోయేదెట్లా?' అనే అంశంపై కవితలను తెలంగాణ పౌర స్పందన వేదిక ఆహ్వానించింది. ఈ మేరకు బుధవారం వేదిక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. అసమానతల విద్యారంగాన్ని తెలిపే కవితలను 20 నుంచి 25 పంక్తులకు మించకుండా ఈ ఏడాది డిసెంబర్ 10 వరకు పంపాలని కోరారు. ఆ కవితలన్నింటితో కవితా సంకలన పుస్తకాన్ని తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. కవితలను 94903 00678 వాట్సప్ నెంబర్‌కు పంపించాలని వారు సూచించారు.

హత్య జరుగుతుందని తెలిసి విచారణలో జాప్యం

- ఎర్ర రాజశేఖర్.. కుల దురహంకార హత్యను ఖండిస్తూ.. 20, 21 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త నిరసనలు
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆర్ వెంకట్రాములు తదితరులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజశేఖర్ హత్య జరుగుతుందని తెలిసి పోలీసులు విచారణలో జాప్యం చేశారని, ఇక్కడ నిర్లక్ష్యమే ప్రధాన పాత్ర పోషించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను సంఘం జిల్లా నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మాదిగ ఐక్యవేదిక, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజశేఖర్‌ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని అన్నారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసుల దృష్టిలో ఉందని, కానీ బాధితుని కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెదిరించడం, పెళ్లికి నిరాకరించినట్టు తెలిపారు. వెంకటేష్ (అమ్మాయి తండ్రి) మృతుని ఇంటికి వెళ్లి రాజశేఖర్‌ను బయటికి తీసుకువెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్లనే రాజశేఖర్ హత్య చేయబడ్డాడని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు.

ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించక పోవడం దారుణమన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆ ఘటనను నిరసిస్తూ ఈనెల 20, 21న రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలిపిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కందుకూరి జగన్, ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్.రాజు, బిసా సాయిబాబు, కొంగరి నర్సింలు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయక్, బేరి శ్రీనివాస్, ప్రజా, దళిత, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు సహాయ పరికరాల పంపిణీ ఎప్పుడు?

- డిసెంబర్ మూడులోపు పంపిణీ చేయాలి
- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికలాంగులకు సహాయ పరికరాల పంపిణీ వెంటనే చేయాలని, డిసెంబర్ మూడులోపు సహాయ పరికరాలు పంపిణీ చేయకుంటే ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. ఈ మేరకు బుధవారం వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి.వరమ్మ, రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఉచితంగా సహాయ పరికరాలు పంపిణీ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ ఏడాది జూన్ 6న నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో పరికరాల కోసం వేలాదిమంది వికలాంగులు దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. 7,920 మంది లబ్ధిదారులకు 16 రకాల సహాయ పరికరాలు పంపిణీ చేయడానికి జిల్లా స్థాయిలో లబ్ధిదారుల ఎంపిక జరిగి నెలలు గడుస్తున్నా... పంపిణికి నోచుకోవడం లేదని విమర్శించారు. వాటి కోసం రూ.50 కోట్లు కేటాయించిన ప్రభుత్వనికి పంపిణి చేయడానికి సమయం దొరకడం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రోజువారీగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా... వికలాంగుల పరికరాల పంపిణికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం పరికరాల పంపిణికి తేదీని నిర్ణయించాలని, లేనియెడల ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

పార్టీ నిర్మాణంపై దృష్టిపెడతాం

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- స్థానిక పోరు తర్వాత సభ్యత్వ నమోదు
- బల్దియా ఎన్నికలకు సిద్ధంకండి : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పార్టీ నిర్మాణంపై దృష్టిపెడతామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కెటిఆర్) అన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడినందున అందరిలోనూ నిరూత్సాహం ఉందన్నారు. ఓడిన చోటే గెలిచి చూపించాలని అన్నారు. దొంగ ఓట్లు, అక్రమాలతోనే కాంగ్రెస్ గెలిచిందని వివరించారు. త్వరలో రాబోయే జిహెచ్‌ఎంసి ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ సమీక్ష సమావేశాన్ని కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర ఎమ్మెల్యేలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గెలుపు కోసం కేసీఆర్ నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ పనిచేశారని అన్నారు. రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం తామకాలికి బలపం కట్టుకుని తిరుగుతామని చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలు అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. కర్ణాటక నుంచి మనుషులను తెచ్చి దొంగ ఓట్లు వేయించుకున్నారని అన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డ వంటి ప్రాంతాల్లో రిగ్గింగ్ చేశారని చెప్పారు.

నైతిక విజయం బిఆర్‌ఎస్‌దే : హరీశ్‌రావు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్‌ఎస్‌దేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీశ్‌రావు చెప్పారు. ఈ ఫలితాలపై బీఆర్‌ఎస్ నాయకులు అధైర్యపడాల్సిన అవసరం లేదనీ, పోరాటస్ఫూర్తితో పనిచేశామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18 వేల ఓట్లు మాత్రమే బిఆర్‌ఎస్‌కు వచ్చాయని, ఈ ఉపఎన్నికల్లో 75 వేల ఓట్లు సాధించడం కార్యకర్తల కృషికి నిదర్శనమని వివరించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగం, పోలీసుల జోక్యం, విచ్చలవిడి డబ్బు పంపిణీ ఫలితాన్ని ప్రభావితం చేశాయని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రాబోయే రెండేళ్ల తర్వాత బలమైన 'తుపాన్' వస్తుందనీ, అప్పుడు కాంగ్రెస్ ఉనికి ఉండదని ఆయన జోస్యం చెప్పారు.

బంధన్ బ్యాంక్ 10 అంబులెన్స్‌ల విరాళం

హైదరాబాద్ : కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్)లో భాగంగా దేశ వ్యాప్తంగా 10 అంబులెన్స్‌లను విరాళంగా అందించినట్లు బంధన్ బ్యాంక్ తెలిపింది. ఇందులో ఒక్కటి సికింద్రాబాద్‌లోని భారత్ సేవాశ్రమ్ సంఘ్‌కు అందించినట్లు పేర్కొంది. బ్యాంకు 10వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఈ విరాళాన్ని ప్రకటించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేషంట్లకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూసే క్రమంలో ఆరోగ్య సంరక్షణ సర్వీసుల లభ్యతను మెరుగుపర్చడంపై బ్యాంకునకు గల నిబద్ధతకు ఇది నిదర్శనమని బంధన్ బ్యాంక్ ఎండి, సిఇఒ పార్థ ప్రతిమ్ సేన్‌గుప్తా తెలిపారు.

ప్రముఖ బిర్యానీ హోటళ్లపై ఐటి దాడులు

- రూ.20 కోట్లకుపైగా నగదు, నగలు స్వాధీనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరంలోని ప్రముఖ బిర్యానీ హోటళ్లపై ఆదాయ పన్ను శాఖ (ఐటి) అధికారులు బుధవారం ఏకకాలంలో మెరుపు దాడులను నిర్వహించారు. షాగౌస్, పిస్తాహౌజ్, మెహఫిల్ హోటళ్లతో పాటు వాటిని యజమానుల నివాసాలపైనా ఐటీ అధికారులు ఒకే సమయంలో దాడులను నిర్వహించారు. ఆ దాడుల్లో రూ.20 కోట్లకుపైగా నగదును, నగలను స్వాధీనం చేసుకున్నారు. ఆదాయ పన్నుకు సంబంధించి నిర్వహిస్తున్న రికార్డులలో అనేక అవకతవకలను గుర్తించారు. అలాగే, హోటళ్లలో దొరికిన డబ్బులకు, బిల్లులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండటాన్ని ఐటీ అధికారులు ఎత్తిచూపారు. ఆయా హోటళ్ల బ్రాంచీల్లో సైతం పన్ను ఎగవేత వ్యవహారాలు ఎక్కువగా చోటు చేసుకున్నట్టు వారు గుర్తించారు. ఆయా హోటళ్ల నుంచి హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌజ్ యజమాని మాజిద్, ఆయన కుమారుడి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. భారీ మొత్తంలో నగదు, నగలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, మొత్తం మీద రూ.20 కోట్లకుపైగా నగదును, నగలను ఈ హోటళ్ల యజమానుల నివాసాల నుంచి ఆదాయ పన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకుని విచారణ జరుపుతున్నట్టు ఆ వర్గాలు తెలిపారు.